# నవతరం

తెలుగు దినపత్రిక

పబ్లిషింగ్ : రాజమహేంద్రవరం | సంపుటి : 12 | సంచిక : 27 | RNI NO:APTEL/2018/76747 | గురువారం 19 - 03 - 2026 | పేజీలు : 04 | వెల : 01 రూ..

Published From: Srikakulam, Parvathipuram Manyam,Vizianagaram,Visakhapatnam,Alluri Sitharama Raju,Anakapalli,Kakinada,East Godavari ,Konaseema,Eluru,West Godavari,NTR,Krishna,Guntur,Bapatla,Nellore,Prakasam,Kurnool,Nandyal,Sri Sathya Sai,YSR,Annamayya,Tirupati,Chittoor




## ‘దివ్యాంగశక్తి’ పథకం

**ఏపీలో ‘దివ్యాంగశక్తి’ పథకం ప్రారంభం**

సీఎం చంద్రబాబు ‘దివ్యాంగశక్తి’ పథకం ప్రారంభం

దివ్యాంగులకు ఏపీఎస్ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం

40% పైగా వైకల్యం ఉన్నవారికి రాష్ట్రవ్యాప్తంగా సౌకర్యం

సహాయకులకు 50% రాయితీ, లక్షల మందికి లాభం





**ఆంధ్రప్రదేశ్, నవతరం**

దివ్యాంగుల ఆత్మగౌరవాన్ని పెంచుతూ, వారి సాధికారతకు బాటలు వేసే దిశగా ఏపీ ప్రభుత్వం కీలక ముందడుగు వేసింది. దివ్యాంగులకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించే ‘దివ్యాంగశక్తి’ పథకాన్ని సీఎం చంద్రబాబు నాయుడు లాంఛనంగా ప్రారంభించారు. మంగళగిరిలో జరిగిన ఈ కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేశ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంగళగిరి బస్టాండ్ నుంచి రాజధాని ప్రాంతంలోని పెనుమాక వరకు సుమారు 11 కిలోమీటర్ల పాటు దివ్యాంగులతో కలిసి బస్సులో ప్రయాణించి, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ పథకం ద్వారా 40 శాతానికి పైగా వైకల్యం ఉన్న దివ్యాంగులు ఏపీఎస్ఆర్టీసీకి చెందిన పల్లెవెలుగు, అల్ట్రా పల్లెవెలుగు,





## టీడీపీ ఎంపీకి బెయిల్

**తమ ప్రమేయం లేదన్న సీఎం రేవంత్ రెడ్డి**

రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రమేయం లేదని స్పష్టం

పుట్టా మహేష్ కుమార్ సహా పలువురికి స్టేషన్ బెయిల్

పైలట్ రోహిత్ రెడ్డి ఫామ్‌హౌస్‌లో డ్రగ్స్ పార్టీ

కేసు 9 మంది అధికారులతో సిట్ ఏర్పాటు



**తెలంగాణ, నవతరం**

తెలుగు రాష్ట్రాల్లో సంచలనం రేపిన మొయినాబాద్ ఫామ్‌హౌస్ డ్రగ్స్ పార్టీ కేసు.. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లలో తీవ్ర రాజకీయ దుమారం రేపుతున్న సంగతి తెలిసిందే. ఈ కేసులో ఇప్పటికే బీఆర్ఎస్ పార్టీ.. తమ మాజీ ఎమ్మెల్యే పైలట్ రోహిత్ రెడ్డికి షోకాజ్ నోటీసులు జారీ చేసింది. అదే సమయంలో ఫామ్‌హౌస్‌లో దొరికిన 11 మందిలో 8 మందికి స్టేషన్ బెయిల్ ఇవ్వగా.. మరో ముగ్గురిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. అయితే ఈ కేసులో 11 మందికి డ్రగ్ టెస్ట్‌లు చేయగా.. వారిలో ఆరుగురు వ్యక్తులకు పాజిటివ్ వచ్చింది. అయినప్పటికీ వారిని అరెస్ట్ చేయకపోవడంపైనా

## ఆ యువకుడు చెప్పిన మాటలను అంత సులభంగా మర్చిపోలేను

పవన్ కల్యాణ్ బస్సు ప్రయాణంలో దివ్యాంగులతో మాట్లాడారు

చంద్రబాబు నాయుడు ‘దివ్యాంగ శక్తి’ పథకం ప్రారంభించారు

దివ్యాంగులకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించారు

యువకుడి ‘డబుల్ హ్యాండికాప్’ మాటలు పవన్‌ను భావోద్వేగానికి గురిచేశాయి

**ఆంధ్రప్రదేశ్, నవతరం**

ఏపీ ప్రభుత్వం దివ్యాంగులకు శుభవార్త చెప్పింది. రాష్ట్రవ్యాప్తంగా ఆర్టీసీ బస్సుల్లో వారికి ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తూ ‘దివ్యాంగ శక్తి’ అనే పథకాన్ని ప్రారంభించింది. ఇవాళ విజయవాడలో సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఈ పథకానికి శ్రీకారం చుట్టారు.

2



## అక్రమ వలసదారులకు ట్రంప్ భారీ ఆఫర్

- డొనాల్డ్ ట్రంప్ ప్రభుత్వం స్వచ్ఛందంగా వెళ్లేవారికి 2,600 డాలర్లు ఇస్తోంది
- అక్రమ వలసదారుల విమాన ప్రయాణ ఖర్చులను కూడా ప్రభుత్వం భరిస్తుంది
- ‘సీబీపీ హోమ్’ యాప్‌లో నమోదు చేసుకుంటే బలవంతపు బహిష్కరణ నుంచి మినహాయం
- స్వచ్ఛంద పథకం వల్ల ఖర్చు తగ్గి పన్ను చెల్లింపుదారులకు ఆదా

**అంతర్జాతీయం, నవతరం**

అమెరికాలో అక్రమంగా నివసిస్తున్న వలసదారులను దేశం నుంచి పంపించేందుకు డొనాల్డ్ ట్రంప్ ప్రభుత్వం సరికొత్త వ్యూహాన్ని ప్రకటించింది. బలవంతంగా కాకుండా, వారంతట వారే స్వచ్ఛందంగా దేశం విడిచి వెళ్లేవారికి భారీ ప్రోత్సాహకాన్ని అందిస్తోంది. ఇలా వెళ్లేవారికి 2,600 డాలర్లు (సుమారు రూ. 2.40 లక్షలు) ‘ఎగ్జిట్ బోనస్’గా ఇవ్వనున్నట్లు వెల్లడించింది. ఈ నగదు ప్రోత్సాహకంతో పాటు, వారి స్వదేశాలకు వెళ్లేందుకు అయ్యే విమాన ప్రయాణ ఖర్చులను కూడా ప్రభుత్వమే భరించనుంది. ఈ పథకం కింద లబ్ధి పొందాలనుకునే వారు ‘సీబీపీ హోమ్’ అనే ప్రత్యేక యాప్‌లో దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. ఇలా నమోదు చేసుకున్న వారిని బలవంతపు బహిష్కరణ జాబితా నుంచి తొలగిస్తారు.

మిగతాది 2 పేజీ...



## అబ్బాయిలకు జైలు ఖాయం

పంచుమర్తి అనురాధ వివేకా కేసు నిందితులకు జైలు ఖాయం అన్నారు

వైఎస్ జగన్ మోహన్ రెడ్డి నిందితులను కాపాడుతున్నారని ఆరోపణ

అవినాశ్ రెడ్డి ప్రెస్ మీట్ స్క్రిప్ట్‌పై విమర్శలు

వైఎస్ వివేకానంద రెడ్డి హత్య రాజకీయ లాభం కోసమేనని వ్యాఖ్య



**ఆంధ్రప్రదేశ్, నవతరం**

వైఎస్ వివేకానంద రెడ్డి హత్య కేసులో నిందితులను కాపాడేందుకు మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి, ఆయన బృందం చేస్తున్న ప్రయత్నాలను చూసి రాష్ట్ర ప్రజలు అసహ్యించుకుంటున్నారని శాసనమండలి చీఫ్ విప్ పంచుమర్తి అనురాధ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. “బాబాయ్‌ని అత్యంత పాశవికంగా చంపేసిన అబ్బాయిలకు త్వరలోనే జైలు శిక్ష పడుతుంది” అని

2

## లాకప్‌లో నన్ను శారీరకంగా, మానసికంగా హింసకు గురి చేశారు

అంబటి రాంబాబు లాకప్‌లో శారీరక, మానసిక హింస ఆరోపణలు

సుప్రీంకోర్టు తీర్పులకు విరుద్ధంగా 18 రోజులు జైలులో ఉంచారని విమర్శ

చంద్రబాబు నాయుడు, నారా లోకేష్ ఒత్తిడి వల్ల కేసులు అన్న ఆరోపణ

రాష్ట్రంలో పోలీసింగ్ వైఫల్యం, న్యాయపోరాటం చేస్తానని స్పష్టం



**ఆంధ్రప్రదేశ్, నవతరం**

సత్తెనపల్లి, నల్లపాడు, పట్టాభిపురం పోలీస్ స్టేషన్లలో తనపై నమోదైన అక్రమ కేసుల విషయంలో పోలీసులు నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించారని వైసీపీ నేత, మాజీ మంత్రి అంబటి ఆవేదన వ్యక్తం చేశారు. ఏడేళ్ల లోపు శిక్ష పడే కేసుల్లో స్టేషన్ బెయిల్ ఇచ్చే అవకాశం ఉన్నప్పటికీ, రాజకీయ ఒత్తిళ్లతో తనను 18 రోజుల పాటు

2

## మూసీ ప్రాజెక్టు రూ.1.5 లక్షల కోట్ల స్కామ్



కేటీఆర్ రూ.1.5 లక్షల కోట్ల స్కామ్ ఆరోపణ

మూసీ ప్రాజెక్టుపై సభలో తీవ్ర వాగ్వాదం

ప్రభుత్వం ఆరోపణలను ఖండించిన భట్టి, శ్రీధర్ బాబు

పారదర్శకత లేదని బీఆర్ఎస్ వాకౌట్

**తెలంగాణ, నవతరం**

మూసీ రివర్‌ఫ్రంట్ డెవలప్‌మెంట్ ప్రాజెక్టు పేరుతో తెలంగాణ ప్రభుత్వం ఏకంగా రూ. 1.5 లక్షల కోట్ల భారీ ఆర్థిక కుంభకోణానికి తెరలేపిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్యే కేటీఆర్ సంచలన ఆరోపణలు చేశారు. ఈ అంశంపై శాసనసభలో అధికార, విపక్షాల మధ్య తీవ్ర వాగ్వాదం చోటుచేసుకుంది. ప్రభుత్వ వైఖరిలో పారదర్శకత లేదని నిరసిస్తూ కేటీఆర్, బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు సభ నుంచి వాకౌట్ చేశారు. ప్రశ్నోత్తరాల సమయంలో కేటీఆర్ మాట్లాడుతూ.. మూసీ నది

## ఎంఎస్ఎంఈలు అభివృద్ధి చెందేలా బ్యాంకర్ల సహకారం అందించాలి...



( నవతరం - రావులపాలెం ) వ్యాపారాల్లో బలహీన వర్గాలకు చేయూతనిచ్చే ఎంఎస్ఎంఈలకు మద్దతునిస్తూ, బ్యాంకర్లు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. రావులపాలెం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో అయన పీడీ.డిఆర్ డివో.రాంబాబు,ప్రాజెక్ట్ మేనేజర్ ఎస్. శ్రీనివాస్, ఎల్డిఎం వర్మ,డి ఎల్ డిఓ ఓరాజేశ్వరరావు,ఆకుల రామకృష్ణ,రావులపాలెం ఎంపీడీవో సుబ్రహ్మణ్యం,ఆత్రేయపురం ఎంపీడీవో రామన్ తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారు సత్యానందరావు మాట్లాడుతూ క్రెడిట్ సౌకర్యాలను విస్తరించేందుకు బ్యాంకర్ల సమావేశం,సంయుక్త మండల స్థాయి బ్యాంకర్ల కమిటీ సమావేశం బుధవారం నిర్వహించారు.ఎంఎస్ఎంఈలు అభివృద్ధి చెందేలా బ్యాంకర్లు సహకారం అందించాలన్నారు. ఎంఎస్ఎంఈలకు ప్రభుత్వం, బ్యాంకర్లే వెన్నుదన్నుగా నిలవాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. మరీ ముఖ్యంగా మహిళా పారిశ్రామికవేత్తలను తయారు చేయాల్సిన అవసరం ఉందని, డ్వాక్రా సంఘాల మహిళలను ప్రోత్సహించాలన్నారు.ఎంఎంస్ఎంఈలకు ప్రొత్సాహంతో అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించగలమన్నారు. వన్ ఫ్యామ్లీ-వన్ ఎంటర్ ప్రెన్యూయర్ విధానంతో కూటమి ప్రభుత్వం ముందుకెళ్తుందన్నారు.

## విద్యార్థులకు నాణ్యతతో కూడిన భోజనం....

- సమర్థవంతంగా మధ్యాహ్న భోజన పథకం అమలు...
- వాడపాలెంలో హైస్కూల్ ను ఆకస్మికంగా తనిఖీ చేసిన కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు...



(నవతరం - కొత్తపేట) రాష్ట్ర ప్రభుత్వం మధ్యాహ్న భోజన పథకం సమర్థవంతంగా అమలు చేస్తోందని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు తెలిపారు. బుధవారం వాడపాలెంలో జిల్లా పరిషత్ హైస్కూలును ఎమ్మెల్యే సందర్శించి, మధ్యాహ్న భోజన పథకం అమలు తీరు పరిశీలించారు. విద్యార్థులకు వడ్డించడానికి సిద్ధం చేసిన భోజనాన్ని పరిశీలించారు. మెనూ అమలు, నాణ్యత పరిశీలించారు. ఆహారం నాణ్యత ఎలా ఉంటోంది? అని ఎమ్మెల్యే విద్యార్థులను ప్రశ్నించగా వారు బాగుంటుందని తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే స్వయంగా విద్యార్థులకు భోజనం వడ్డించి వారితో కలిసి మధ్యాహ్న భోజనం చేసి ఆహార నాణ్యత స్వయంగా పరిశీలించారు.విద్యార్థుల తల్లితండ్రులకు ఫోన్ చేసి భోజనం ఆలా ఉంటుంది అని తెలుసుకున్నరు.తన ప్లేట్ తానే శుభ్రం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరతాన్నధాత్రిగా ఖ్యాతి పొందిన డొక్కా సీతమ్మ పేరుతో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న మధ్యాహ్న భోజన పథకం ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులకు సన్న బియ్యంతో నాణ్యమైన ఆహారం, రుచికరమైన పదార్థాలతో వడ్డిస్తున్నట్లు తెలిపారు.మెనూ ఖచ్చితంగా అమలు చేయటం ద్వారా విద్యార్థులకు పోషకాహారాన్ని అందిస్తున్నట్లు తెలిపారు. విద్యాశాఖా మంత్రి నారా లోకేష్ ప్రభుత్వ పాఠశాలలను ఉన్నతంగా తీర్చిదిద్దుతున్నారన్నారు. మధ్యాహ్న భోజనానికి సన్నబియ్యం ఇవ్వడం ఈ ప్రభుత్వంలోనే జరిగిందన్నారు.





## రైతుల సంక్షేమం, వ్యవసాయాభివృద్ధి కోసం కూటమి ప్రభుత్వం కృషి...





(నవతరం - రావులపాలెం) రైతుల సంక్షేమం, వ్యవసాయాభివృద్ధి కోసం కూటమి ప్రభుత్వం నిరంతరం పనిచేస్తోందని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు స్పష్టం చేశారు. బుధవారం రావులపాలెం మండలం దేవరపల్లి గ్రామంలో 'రైతన్న మీకోసం' కార్యక్రమంలో ఆయన పాల్గొని రైతులతో నేరుగా మాట్లాడారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అన్నదాతల ఆర్థిక భద్రత కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉమ్మడిగా అమలు చేస్తున్న 'అన్నదాత సుఖీభవ -- పి.యమ్. కిసాన్' పథకం రైతులకు ఎంతో ఊరటనిస్తోందని అన్నారు.ఈ ఆర్థిక సంవత్సరంలో ఇప్పటివరకు మూడు విడతలుగా ఒక్కో రైతు ఖాతాలో మొత్తం రూ. 20,000 ఆర్థిక సాయాన్ని ప్రభుత్వం జమ చేసిందని ఆయన వెల్లడించారు. ఈ నెల 13వ తేదీన మూడవ విడత కింద రూ. 6,000 రైతుల ఖాతాల్లో ప్రభుత్వం జమ చేసిందన్నారు. కేవలం ఆర్థిక సాయమే కాకుండా, వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు ప్రభుత్వం బహుముఖ వ్యూహంతో ముందుకు వెళ్తోందని ఎమ్మెల్యే వివరించారు. నీటి భద్రత, అగ్రిటెక్, డిమాండ్ ఆధారిత పంటల సాగు మొదలైన అంశాలపై దృష్టి పెట్టామన్నారు.ధాన్యం కొనుగోలు చేసిన 24 గంటల్లోనే రైతుల ఖాతాల్లో నగదు జమ చేస్తున్నామని, ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహించడానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఆధునిక వ్యవసాయ యంత్ర పరికరాలను కూడా భారీ రాయితీ పై అందిస్తున్నామని, రైతులు వీటిని సద్వినియోగం చేసుకుని అధిక దిగుబడులు సాధించాలన్నారు. దేవరపల్లిలో అరటి ఆధారిత ఉత్పత్తుల తయారీ కేంద్రం ఏర్పాటు జరుగుతుందన్నారు. రూ.12కోట్లతో ఎమ్ఎస్ఎమ్ఈ పార్కు నిర్మాణం జరుగుతుందన్నారు.

## గోపి నగర్ బీసీ హాస్టల్ స్థలాన్ని కాపాడాలని డిప్యూటీ కలెక్టర్ కు వినతి పత్రం.

**బిసి ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు బేరి రామచందర్ యాదవ్ ..**



శేరిలింగంపల్లి నవతరం. శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలో భూ కబ్జాలు కాకుండా కాపాడాలని బీసీ హాస్టల్ స్థలాన్ని,ప్రభుత్వ భూమిని కాపాడి ప్రహరీ గోడను నిర్మాణం చేయాలని మెమోరాండం సమర్పించిన బేరి రామచంద్ర యాదవ్ తెలంగాణ రాష్ట్ర బీసీ ఐక్యవేదిక అధ్యక్షులు. శేరిలింగంపల్లి డిప్యూటీ కలెక్టర్ ఎమ్మార్వో కి ప్రభుత్వ స్థలాలు ముఖ్యంగా బీసీ హాస్టల్ స్థలాన్ని కాపాడి ప్రహరీ గోడ నిర్మాణం చేయాలని మెమోరాండం సమర్పించటం జరిగింది. తెలంగాణ రాష్ట్ర బీసీ ఐక్యవేదిక అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్ ఆధ్వర్యంలో శేరిలింగంపల్లి ఎంఆర్ఓ డిప్యూటీ కలెక్టర్ కి విన్నవిస్తూ ప్రభుత్వ భూములు కబ్జా కాకుండా కాపాడి ప్రహరీ గోడలు నిర్మాణం చేయాలని విజ్ఞప్తి పత్రం సమర్పించడం జరిగింది. గోపినగర్ లోని బీసీ హాస్టల్ ప్రాంగణం ఆనుకొని ఉన్న ప్రభుత్వ స్థలాన్ని కొంతమంది కబ్జా చేయటానికి ప్రయత్నం జరిగిందని ప్రభుత్వ భూమి కబ్జా కాకుండా ప్రహరీ గోడ నిర్మాణం చేయాలని కోరడం జరిగింది . కళ్యాణమండపం పేదలకు నిర్మించడానికి కార్పొరేటర్, ఎమ్మెల్యే లు కూడా హామీ ఇవ్వడం జరిగింది. కళ్యాణమండపం ఫంక్షన్ హాల్ పేదలకు అనుకూలంగా ఉంటుందని విజ్ఞాపన పత్రం సమర్పించడం జరిగింది ముఖ్యంగా అంబేద్కర్ భవనం బీసీ హాస్టల్ మద్యన పక్కన ఖాళీ స్థలం ఉంది కమిటీ హాల్ కళ్యాణమండపం గురించి శాంక్షన్ అయినట్టు కూడా ఎమ్మెల్యే ద్వారా తెలిసింది దయచేసి ప్రహరీ గోడ నిర్మాణం చేసి ప్రభుత్వ స్థలం కబ్జా కాకుండా కాపాడాలని మెమరండంలో విజ్ఞప్తి చేయడం జరిగింది. పక్కనే స్కూల్ కూడా ఉంది ఆ స్కూల్లో పదవ తరగతి వరకు విస్తరిస్తే స్థలం కూడా అవసరం అవుతుంది. ప్రభుత్వ స్థలాలు శేరిలింగంపల్లి నియోజకవర్గంలో ఎక్కడ కబ్జా కాకుండా కాపాడాలని పదేపదే తమరితో విన్నవించుకుంటున్నామని విజ్ఞప్తి చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బేరి రామచంద్ర యాదవ్ తో పాటు బీసీ ఫెడరేషన్ అధ్యక్షులు ఆర్కే సాయన్న ముదిరాజ్ బీసీ ఐక్యవేదిక ఉపాధ్యక్షులు బట్టు రాజు, ప్రధాన కార్యదర్శి బండి రామకృష్ణ గౌడ్, ఆర్గనైజింగ్ సెక్రెటరీ హరికృష్ణ చారి, రవీంద్ర చారి, సుభాష్ ,రవి చారి సతీష్ చారి పాల్గొనడం జరిగింది .

## కాంగ్రెస్ ఆరుగ్యారంటీల అమలు కై బిజెపి నిరసన కార్యక్రమం, ఎమ్మార్వో కి మెమొరాండం

శేరిలింగంపల్లి నవతరం.. రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ ప్రజలకు ఇచ్చిన హామీలు, గ్యారంటీలను అమలు చేయడంలో విఫలం అవ్వడంతో తక్షణమే అమలు చేయాలి అని డిమాండ్ చేస్తూ బీజేపీ రాష్ట్ర, జిల్లా శాఖ పిలుపు మేరకు బీజేపీ శేరిలింగంపల్లి కాంటెస్టెడ్ ఎమ్మెల్యే మారబోయిన రవికుమార్ యాదవ్ నేతృత్వంలో శేరిలింగంపల్లిలోని అన్నీ డివిజన్లలో నిరసనలు తెలియచేసి ఎమ్మార్వో కి మెమోరాండాలు ఇవ్వడం జరిగింది. ఈ నిరసన కార్యక్రమంలో మదీనాగూడ డివిజన్ నుండి బీజేవైఎం రాష్ట్ర నాయకులు నందనం విష్ణు దత్త్ మరియు డివిజన్ నాయకులు, కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.



## బిజెపి ఫ్లెక్సీలను చింపివేయడం అవివేకం

**బిజెపి పార్టీ నేత కంజర్ల కృష్ణమూర్తి చారి ..**

రామచంద్రపురం నవతరం భారతి నగర్ డివిజన్లోని ఎల్ఐజీ కాలనీలో, మ్యాక్స్ సొసైటీ దగ్గర ఎంఐజి ఫేస్ టు విద్యుత్ నగర్ దగ్గర, భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు కంజర్ల కృష్ణమూర్తి భారతీయ జనతా పార్టీ యొక్క ఫ్లెక్సీలు ఏర్పాటు చేయడం జరిగింది, తెలుగువారి కొత్త సంవత్సరం ఉగాది సందర్భంగా భారతీయ జనతా పార్టీ తరపున ప్రజలకు శుభాకాంక్షలు తెలిపేందుకు ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు, ఈ ఫ్లెక్సీలను కొంతమంది ఆగంతకులు చించేశారు, ఇది తెలుసుకొని విద్యుత్ నగర్ కాలనీలో చింపివేసిన ఫ్లెక్సీ ను పనిశీలించిన కంజర్ల కృష్ణమూర్తి మాట్లాడుతూ ఈ చర్యలను తీవ్రంగా ఖండించారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఇలా ఇతర పార్టీల ఫ్లెక్సీలను చించివేయడం అవివేకం అని పోలీస్ స్టేషన్లో వాళ్లపై కంప్లైంట్ చేశారు ,ఇటువంటి చర్యలు మళ్లీ చేస్తే చట్టరీత్యా తీవ్రమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని బి జె పి బలపడుతోందని భయపడుతూ ఇటువంటి చర్యలు చేస్తున్నారని,ఎన్ని ఫ్లెక్సీలు చింపిన ప్రజల్లో బిజెపి పై మరియు నరేంద్ర మోడీ నాయకత్వంపై ఉన్న





ప్రేమ,అభిమానాలను, గౌరవాన్ని , ఉన్నతమైన స్థానాన్ని ఎవరూ చెరిపేయలేరు అని అన్నారు, ఈ కార్యక్రమంలో శంషాబాద్ రాజు ,ప్రవీణ్ కుమార్ ,కల్లురాం, దుర్గయ్య, శ్రీనివాస్, కృష్ణ, గోపాల్, రోహిత్ గౌడ్, జగన్మోహన్, కృష్ణ,దేవా తదితర బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.

## డివిజన్ లో మౌలిక వసతులు కల్పించడమే నా లక్ష్యం



శేరిలింగంపల్లి నవతరం న్యూస్.. శేరిలింగంపల్లి డివిజన్ పరిధి సందయ్య నగర్ లో నూతనంగా నిర్మాణం చేపట్టిన సీసీ రోడ్డు ను ముఖ్య అతిథులుగా పాల్గొని స్థానికవాసులతో కలిసి ప్రారంభించిన కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత డివిజన్ లోని ప్రతి కాలనీలలో, బస్తీల్లో గుంతలమయం లేకుండా సౌకర్యవంతమైన సీసీ రోడ్ల నిర్మాణం చేపట్టి స్థానికవాసులకు వెసులుబాటుగా ఉండేందుకు కోట్లాడి రూపాయలు వెచ్చించి సీసీ రోడ్లను వేయిస్తున్న ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని అన్నారు.సీసీ రోడ్లు, త్రాగునీరు, వీధి లైట్లు, డ్రైనేజీ వ్యవస్థ, విధ్యుత్, పారిశుధ్యం వంటి సమస్యలను ఎమ్మెల్యే అరికేపూడి గాంధీ సహకారంతో అధిగమించామని ఇంకా ఏవైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకువచ్చినట్లైతే తక్షణమే సంబంధిత అధికారులతో చర్చించి పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. నిత్యం ప్రజలతో మమేకమై వారి సమస్యల పరిష్కారం కోసం అనునిత్యం పోరాడుతానని హామీ ఇచ్చారు. కార్పొరేటర్ సొంత ఖర్చులతో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి గుడి, బడి నిర్మించి స్థానిక నిరుపేద కుటుంబాలకు అండగా ఉంటూ.. అందులో భాగంగా సైయింట్ ఫౌండేషన్ ద్వారా సెమీ స్కిల్ సెంటర్ లో రెండు వేల పై చిలుకు మహిళలకు వివిధ కోర్స్ లలో శిక్షణ కల్పించి వారికీ ఉపాధి కల్పించానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్ శ్రీకళ, సందయ్య నగర్ అధ్యక్షులు బస్వరాజ్, ఎస్ ఎల్ వి డి సి ప్రెసిడెంట్ గడ్డం రవి యాదవ్, ఆరంభ టౌన్షిప్ మాజీ అధ్యక్షులు బసవయ్య, కోదండరావు, సురభి కాలనీ మాజీ అధ్యక్షులు చంద్రశేఖర్, సబినా కుమారి, నీలకంఠ రెడ్డి, సౌజన్య, కల్యాణి, జయ, రాములమ్మ, కుటుంబరావు, నరసింహ రెడ్డి, నెంరామ్ చౌదరి, బలరాం వర్మ, సాంబశివరావు, శిరీష, డాక్టర్ మధు, వెంకటేశ్వర్లు, శ్రీనివాస్, అఫ్రీన్, లక్ష్మి జయలక్ష్మి స్థానికవాసులు తదితరులు పాల్గొన్నారు.

# మండపేటలో దివ్యాంగ శక్తి పధకం ను ప్రారంభించిన ఎమ్మెల్యే వేగుళ్ళ.





(నవతరం-మండపేట) ఎన్నికల ముందు ఇచ్చిన హామీల తో బాటు ఇవ్వని హామీలు సైతం అమలు చేస్తున్న ఘనత కేవలం కూటమి ప్రభుత్వం కు మాత్రమే దక్కుతుందని రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మన్ మండపేట ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు అన్నారు. దివ్యాంగులకు ఉగాది కానుకగా రాష్ట్ర ప్రభుత్వం అందించిన దివ్యాంగ శక్తి పథకాన్ని బుధవారం మండపేట పట్టణంలో స్థానిక బస్టాండ్ వద్ద రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మన్, ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే వేగుళ్ళ దివ్యాంగులతో కలసి ఆర్.టి.సి బస్సులో ఎంపీడీఓ కార్యాలయం, తహసీల్దార్ కార్యాలయం, కేపీ రోడ్, కలువపువ్వు సెంటర్ వరకు ప్రయాణించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు మాట్లాడుతూ ప్రజా సంక్షేమం కోసం ఎన్నో కార్యక్రమాలను తమ ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. దివ్యాంగులు అంటే విభిన్న ప్రతిభావంతులు, సమస్యను అధిగమించి విజయాలు సాధించే శక్తి ఉన్నవారని తెలిపారు. గతంలో 'చేయూత' కార్యక్రమం ద్వారా దివ్యాంగులకు సహాయం చేశామని ప్రస్తావించారు. ట్రైసైకిళ్లతో పాటు దివ్యాంగుల్లో ఆత్మవిశ్వాసం నింపడానికి త్రీ వీలర్లను అందించామని గుర్తుచేశారు. దివ్యాంగుల పెన్షన్‌ను రూ.6 వేలకు పెంచి ఇస్తున్నామని స్పష్టం చేశారు. మంచానికి పరిమితమైన వారికి రూ.15 వేలు ఇస్తున్నామని తెలిపారు. మొదటి నుంచి దివ్యాంగుల సంక్షేమానికి తమ ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. భవిష్యత్తులోనూ దివ్యాంగులను ఆదుకునేలా మరిన్ని కార్యక్రమాలు అమలు చేస్తామని చెప్పుకొచ్చారు. దివ్యాంగ శక్తి పథకంతో ఈ ఉగాది మరింత ఆనందంగా చేసుకోవాలన్నారు. కూటమి ప్రభుత్వం అమలు చేసే ఏ పథకం, ఏ కార్యక్రమమైనా నిరుపేదల సంక్షేమం కోసమేనని చెప్పుకొచ్చారు. దివ్యాంగులకు అండగా నిలబడాలనే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని తెలిపారు. అనంతరం మండపేట మున్సిపాలిటీ వద్ద ఏర్పాటుచేసిన ఆత్మీయ విందులో దివ్యాంగులతో కలసి ఎమ్మెల్యే వేగుళ్ల భోజనం చేశారు. తొలుత ఈ పథకాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ , ఐటి శాఖా మంత్రి నారా లోకేష్ మంగళగిరి బస్టాండ్ లో ప్రారంభించగా అనంతరం ప్రతీ నియోజకవర్గంలో ఎమ్మెల్యే లు ఈ పథకాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, దివ్యాంగులు, అధికారులు, మునిసిపల్ కమిషనర్ టీవీ రంగారావు, ఎంపిడిఓ సత్యనారా యణ, తదితరులు పాల్గొన్నారు.

# ఆపిల్ స్కూల్ లో ముందస్తు రంజాన్ పండుగ వేడుకలు




(నవతరం-మండపేట) రంజాన్ పండుగ త్యాగం సహనానికి ప్రతీక అని మండపేట ఆపిల్ స్కూల్ కరస్పాండెంట్ బలుసు ప్రజ్ఞ అన్నారు. ఆపిల్ స్కూల్ లో ప్రతి పండుగ వేడుకలు నిర్వహించి విద్యార్థుల్లో అవగాహన కల్పిస్తారు. ఈ సందర్భంగా ఈ నెల 21 శనివారం రంజాన్ పండుగనిర్వహించనున్న నేపథ్యంలో ఆపిల్ లో మంగళవారం రంజాన్ వేడుకలు ముందస్తుగా నిర్వహించారు. ఈ విద్యార్థులు పేరెంట్స్ మిజ్బా ఫాతిమా ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముస్లిం లు పవిత్రం గా భావించే రంజాన్ పండుగ విశిష్టత ఆమె తెలియజేశారు. ఈ మాసం లో ముస్లిం లు నెల రోజుల పాటు ఉపవాస దీక్షలు ఆచరిస్తారని చెప్పారు. సమాజంలో అణగారిన పేద వర్గాలకు చేయూత ఇచ్చేందుకు దీక్షలు శిక్షణ ఇస్తాయన్నారు. ప్రతి ముస్లిం ఈ నెల లో క్రమశిక్షణ నేర్చుకొని ఏడాది అంతా అదే నియమ నిబంధనలతో నడుచుకోవాలని రంజాన్ ఆదేశిస్తుందని చెప్పారు. అనంతరం రంజాన్ సందర్భం గా వండి వడ్డించే సేమియా లు పంపిణీ చేశారు. ప్రత్యేక విద్యుత్ దీపాలతో ముస్తాబు చేశారు. కజ్జూరా పండ్లు తినిపించి రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. రంజాన్ కానుకలు అందజేశారు. స్కూల్ టీచర్ లు ముస్లిం సాంప్రదాయ వస్త్రాలు ధరించి ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆపిల్ స్కూల్ కరస్పాండెంట్ బలుసు ప్రజ్ఞ, టీచర్స్ సుప్రియ, రేణుకాచౌదరి, విజయదుర్గ, మణిపూర్ణ, ఝాన్సీ, శిరీష పేరెంట్స్ మిజ్బా ఫాతిమా, సోదరుడు జునీద్ తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగులను అన్ని విధాల ఆదుకోవడమే ప్రభుత్వ లక్ష్యం.

( నవతరం - కొత్తపేట) దివ్యాంగులను అన్ని విధాల ఆదుకోవడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. దివ్యాంగ శక్తి పేరుతో ప్రభుత్వం దివ్యాంగులకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పించే పథకాన్ని కొత్తపేటలో ఎమ్మెల్యే బండారు సత్యానందరావు మరియు బీసీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ రెడ్డి అనంతకుమారి తో కలిసి ప్రారంభించారు. ముందుగా వారితో కలిసి బస్సులో ప్రయాణించారు అనంతరం దివ్యాంగులకు భోజనం వడ్డించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత దివ్యాంగుల సంక్షేమానికి అధిక ప్రాధాన్యతనిస్తుందన్నారు. సిటీ ఆర్డినరీ, మెట్రో ఎక్స్ప్రెస్, పల్లెవెలుగు, అల్ట్రా పల్లెవెలుగు, ఎక్స్ప్రెస్ బస్సుల్లో మహిళలకు స్త్రీశక్తి పథకం కింద ఉచిత ప్రయాణం కల్పిస్తుండగా, ఇప్పుడు దివ్యాంగులు ఉచిత ప్రయాణం చేయవచ్చన్నారు. 40 శాతం, అంతకంటే ఎక్కువ శాతం వైకల్యం ఉన్న దివ్యాంగులకు ఉచిత ప్రయాణం వర్తిస్తుందన్నారు. గత ఏడాది డిసెంబరు 3న అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న సీఎం చంద్రబాబు.. వారికి ఇంద్రధనస్సు పేరిట ఆరు పథకాలు ప్రకటించారన్నారు. అందులో ఉచిత




బస్సు ప్రయాణ సదుపాయం కూడా ఒకటన్నారు. కేవలం రెండు నెలల్లోనే ఇచ్చిన హామీని అమలుల్లోకి తీసుకువచ్చిన ఘనత మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబుకి దక్కుతుందన్నారు. ఈ పథకంతో రాష్ట్రంలో 11 లక్షల మంది దివ్యాంగులకు ప్రయోజనం చేకూరుతుందన్నారు. దివ్యాంగులకు మొదటి నుంచి టీడీపీనే ప్రాధాన్యత ఇస్తుందనీ, దివ్యాంగుల సంక్షేమానికి, ఆత్మగౌరవానికి ప్రాధాన్యత ఇచ్చిన ఘనత టీడీపీ ప్రభుత్వానిదన్నారు. టీడీపీ దివ్యాంగుల కోసం అమలుచేసిన ప్రత్యేక పథకాలను వైసీపీ ప్రభుత్వం రద్దు చేసిందన్నారు. టీడీపీ ప్రభుత్వం అన్ని వర్గాలకు అమలు చేసినట్లే దివ్యాంగులకూ ప్రత్యేక రాయితీ రుణాలు పథకం అమలు చేసిందన్నారు. దివ్యాంగుల సంక్షేమ శాఖ ద్వారా టీడీపీ అమలు చేసిన రాయితీ రుణాలు మంజూరు ప్రక్రియను జగన్ రెడ్డి అధికారంలోకి రాగానే నిలిపివేశారనీ, ఈ నిర్ణయం దివ్యాంగుల్లో తీవ్ర అసంతృప్తిని నింపిందన్నారు. టీడీపీ ప్రభుత్వం 2014లో అధికారంలోకి రాగానే 40 శాతం నుంచి 79 శాతం వరకు వైకల్యం ఉన్న దివ్యాంగులకు అప్పటివరకు అందుతున్న రూ. 500 పింఛన్ రూ. 1000కి పెంచిందనీ, 90 శాతం అంతకంటే ఎక్కువ వైకల్యం ఉన్నవారికి రూ. 1500 చేసిందనీ 2019లో 79 శాతం లోపు వైకల్యం ఉన్న వారికి రూ. 2 వేలు, అంతకంటే ఎక్కువ ఉన్న వారికి రూ. 3 వేలు చొప్పున అందించిందన్నారు. ఇలా ఐదేళ్ల వ్యవధిలో దివ్యాంగుల పింఛన్ మొత్తా రూ. 500 నుంచి రూ. 2వేలు, రూ. 3వేలకు పెంచడంతో కొందరికి 300 శాతం, మరికొందరికి 500 శాతం లబ్ధి చేకూరిందన్నారు. 2019 జగన్ రెడ్డి అధికారంలోకి రాగానే వైకల్య శాతంతో పని లేకుండా పింఛన్ అందరకీ ఒకేలా చేసి దివ్యాంగుల సంక్షేమం గాలికి వదిలేసిందన్నారు. మరలా కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత దివ్యాంగుల పింఛన్ ను రూ. 3 వేల నుంచి రూ. 6వేలకు పెంచిన ఘనత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి దక్కిందన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.









# జగన్ ను కలిసిన మాజీ చైర్ పర్సన్ పతివాడ నూక దుర్గారాణి.



(నవతరం-మండపేట) మాజీ ముఖ్య మంత్రి, వైఎస్సార్సీపీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి నీ మండపేట పురపాలక సంఘం మాజీ చైర్ పర్సన్ పతివాడ నూక దుర్గా రాణి బుధవారం కలిశారు. తాడేపల్లి లోని జగన్ నివాసం లో ఆమె ఆయన్ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఆమె భర్త పతీవాడ రమణ, ఓం జ్యువెలరీ అధినేత కొమ్ము రాంబాబు లతో కలిసి జగన్ తో భేటీ అయ్యారు. మంగళ వారం తో చైర్ పర్సన్ పదవి కాలం ముగిసింది. ఈ నేపథ్యంలో అధినేత జగన్ ను కలవడం ప్రాధాన్యత ను సంతరించుకుంది. ఈ సందర్భంగా మండపేట నియోజకవర్గంలో వైసీపీ పరిస్థితి ఆయన అడిగి తెలుసుకున్నారు. తనకు అవకాశం ఇచ్చినందుకు జగన్ కు ఆమె కృతజ్ఞతలు తెలిపారు. టిడిపి కంచుకోట గా ఉన్న మండపేట మున్సిపాల్టీ లో తాము పోటీ చేసి గెలుపొందినట్లు వివరించారు. జగన్ వలనే తను చైర్ పర్సన్ అయ్యాయని ఆమె తెలిపారు. ఈ సందర్భంగా జగన్ వారితో మాట్లాడుతూ పార్టీ అవకాశాలు ఇస్తుందని పేర్కొన్నారు. పార్టీ పటిష్టత కోసం కృషి చేయాలని కోరారు. కూటమి ప్రభుత్వం ప్రజా వ్యతిరేక పాలన ను అడ్డుకొని ప్రజల పక్షాన పనిచేయాలని చెప్పారు. తన ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉంటాయని జగన్ అన్నారని రాణి స్థానిక మీడియా కు తెలిపారు.

# తెలుగువారి పండుగలకు ఆది ఉగాది.

## ఆపిల్ స్కూల్ లో ఘనంగా తెలుగు సంవత్సరాది వేడుకలు.




(నవతరం-మండపేట) తెలుగు పండుగలు మన సాంప్రదాయాలు విద్యార్థులు ఎప్పటికీ గుర్తు ఉంచుకోవాలని మండపేట ఆపిల్ స్కూల్ కరస్పాండెంట్ బలుసు ప్రజ్ఞ అన్నారు. శ్రీ పరాభవ నామ సంవత్సరం ఉగాది వేడుకలు బుధవారం స్కూల్ లో నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులకు షడ్ రుచులు తో ఉన్న ఉగాది పచ్చడి పంపిణీ చేశారు. తెలుగింట ఉగాది నిర్వహణ వివరించారు. ఉగాది పచ్చడి లో ఉన్నట్లు జీవితం లో తీపి, చేదు,కారం, పులుపు అన్ని సమపాళ్ళ లో ఉండాలని అపుడే జీవితం ఆనందమయం అవుతుందని పేర్కొన్నారు. విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. విద్యార్థులు తెలుగు సాంప్రదాయ దుస్తులతో హాజరయ్యారు. ఈ కార్యక్రమం లో ఆపిల్ స్కూల్ కరస్పాండెంట్ బలుసు ప్రజ్ఞ, టీచర్స్ సుప్రియ, రేణుకాచౌదరి, విజయదుర్గ, మణిపూర్ణ, ఝాన్సీ, శిరీష , విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఇమామ్ ల గౌరవ వేతనాలు విడుదల పట్ల హర్షం.




(నవతరం-మండపేట) ఇమామ్, మౌజన్లకు రంజాన్ సందర్భంగా ప్రభుత్వం గౌరవ వేతనాలు విడుదల చేయడం పట్ల మండపేట టిడిపి ముస్లిం మైనార్టీ సెల్ పట్టణ అధ్యక్షులు షేక్ కరీం మెకానిక్ హర్షం వ్యక్తం చేశారు. మండపేట టిడిపి కార్యాలయంలో మంగళవారం మీడియా సమావేశం లో ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాలతో ఇమామ్ మౌజన్ల గౌరవ వేతనం నిమిత్తం రూ. 45 కోట్లు విడుదల చేశారన్నారు. గత ఆరు నెలల బకాయిలను రంజాన్ సందర్భంగా ఒకేసారి క్లియర్ చేసిన కూటమి ప్రభుత్వం కు కృతజ్ఞతలు తెలిపారు. ఇఫ్తార్ విందులో సీఎం చంద్రబాబు హామీ ఇచ్చిన కొన్ని గంటల్లోనే నిధుల విడుదలకు ఆదేశాలు వచ్చాయన్నారు. ఇమామ్‌లు, మౌజన్‌ల ఖాతాల్లోకి నేరుగా నగదు జమ అవుతుందన్నారు. ఇమామ్‌లకు ఆరు నెలల వేతనం కింద రూ. 30 కోట్ల చెల్లింపులు చేస్తారన్నారు మౌజన్లకు ఆరు నెలల వేతనం కింద రూ. 15 కోట్లు జమ చేస్తారని పేర్కొన్నారు. ఈ సమావేశంలో టీడీపీ మైనార్టీ సెల్ ఉపాధ్యక్షులు సలీం పాల్గొన్నారు.

# ఆస్థి పన్ను బకాయిలపై వడ్డీ మాఫీ.



(నవతరం-మండపేట) మండపేట మున్సిపాలిటీ పరిధిలో చెల్లించాల్సిన ఇంటి పన్నులు, ఖాళీ స్థల పన్నుల బకాయిలపై రాష్ట్ర ప్రభుత్వం 50 శాతం వడ్డీ మాఫీ సదుపాయం కల్పించినట్లు మున్సిపల్ కమిషనర్ టీవీ రంగారావు తెలిపారు. మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, అర్బన్ డెవలప్మెంట్ శాఖ ఆదేశాల మేరకు ఈ రాయితీ అమలులోకి వచ్చినట్లు ఆయన వెల్లడించారు. బకాయి పన్నులను ఒకేసారి చెల్లించే పన్ను దారులకు వడ్డీపై 50 శాతం మినహాయింపు వర్తిస్తుందని పేర్కొన్నారు. ఈ ప్రత్యేక అవకాశం ఈ నెల 31వ తేదీ వరకు మాత్రమే అందుబాటులో ఉంటుందని తెలిపారు. పట్టణ ప్రజలు గడువులోపు పన్నులు చెల్లించి ఈ సదవకాశాన్ని పట్టణ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పన్నుల చెల్లింపుల కోసం ప్రతి రోజు ఉదయం 7 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు మున్సిపల్ కార్యాలయంలో ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. సెలవు రోజుల్లో కూడా ఈ కౌంటర్లు పనిచేస్తాయని తెలిపారు.

Printed by SIRIGIRI VARADARAJU and Published by SIRIGIRI VARADARAJU on behalf of SIRIGIRI VARADARAJU,and Printed at: Kanthi Publications, Door No:2-504/1,Adityanagar colony,Arasavalli, Srikakulam, Andhra Pradesh State,532401, India,Printed and Published and Owned by SIRIGIRI VARADARAJU Door No:18-11-12/1,Krishnanagar, Rajamahendravaram,East Godavari